ఓటు హక్కు సామాజిక బాధ్యత

ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్, ఉద్యోగులు

కుత్బుల్లాపూర్,జనవరి25: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును పొందడం సామాజిక బాధ్యత అని కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి అన్నారు. గురువారం ప్రపంచ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ముగ్గులు వేసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25

హక్కు వినియోగంపై అవగాహన పెంచుకోవాలి

ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు తదితరులు

దుండిగల్, జనవరి25: ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గాజులరామారంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సీనియర్ పారా లీగల్ వలంటీర్, మేడ్చల్ జిల్లా ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ చికిలే మధుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి కుసుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ సమావేశానికి పార్టీ శ్రేణులు

ఎల్బీ స్టేడియంలో గురువారం నిర్వహించిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి వాహన శ్రేణిలో ఈ సమావేశానికి తరలి వెళ్లారు.

– మియాపూర్, జనవరి 25

కాలనీలో అంతర్గత సమస్యలపై వినతి

కుత్బుల్లాపూర్,జనవరి25: కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కుత్బుల్లాపూర్ డివిజన్ యునైటెడ్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు గురువారం మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్‌కు వినతిపత్రాన్ని అందించారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో చర్చించి, ఇప్పటికే సిద్ధం చేసిన ప్రణాళికల ఆధారంగా అంతర్గత సమస్యలను సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No. 13/2021
O.S.No. 18/2012

కాలిశెట్టి వెంకట శివయ్య
S/o. వెంకట నారాయణ రావు,
సుమిత్రనగర్, బద్వేల్ టౌన్, పోస్టు మరియు మండలం, కడప జిల్లా ..D.Hr.

Vs

గంగసాని మధుసూధన రెడ్డి
S/o. రామకృష్ణా రెడ్డి, పోలీసు కానిస్టేబుల్ నంబరు 324, 8వ బెటాలియన్,
కొండాపురం, హైదరాబాద్ ...J.Dr.

పై కనబరచిన D.Hr J.Dr అగు నీపై నీ జీతమును జప్తు కోరుచూ పై కోర్టులో EP దాఖలు చేసియున్నారు. ఆక్షేపణలున్న ఎడల 02-02-2024వ తేదీ ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా కానీ, లేక వకీలు ద్వారా కానీ హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Order of the Court)

పి. ఆనందకుమార్
D.Hr పరం అడ్వకేట్
రాజంపేట, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్

అన్ని రంగాల్లో...

ఆదర్శవంతంగా శేరిలింగంపల్లి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 25: శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ కొండాపూర్ సెంట్రల్ పార్క్ ఫేజ్-2 కాలనీలో నూతనంగా కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డును స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. నాణ్యతలో రాజీపడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సెంట్రల్ పార్క్ ఫేజ్-2 కాలనీని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, రామకృష్ణరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కాలనీవాసులు రమణి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, బాబురావు,బూపేశ్వర్, రాధ కృష్ణ పాల్గొన్నారు.



నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

మియాపూర్, జనవరి 25 : నానాటికీ పెరుగుతున్న నేరాల నేపథ్యంలో వాటి నియంత్రణతో పాటు నేరస్థులను గుర్తించి శిక్ష పడేలా సీసీ కెమెరా దృశ్యాలు పోలీసు శాఖకు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2.80 లక్షలతో ఏర్పాటు చేసుకున్న 20 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే గాంధీ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, బీఆర్ఎస్ నేతలు రామకృష్ణ గౌడ్, శర్మ, సంతోష్, కాశీనాథ్, సంఘం ప్రతినిధులు రమణ, రాజిరెడ్డి, సిద్దార్థ గణేశ్, లక్ష్మణ్, శివశంకర్, మదన్, గణేశ్, భార్గవ్, కిశోర్, స్వాతి, కల్యాణి, శ్రీలత, కావ్య, కవిత, వనిత, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..

నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. స్వేచ్ఛ సమానత్వంతో హక్కుల కల్పన రాజ్యాంగం ద్వారానే సిద్ధించాయన్నారు. భారత పౌరులుగా రాజ్యాంగ ఔన్నత్యాన్ని దేశ సమగ్రతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని, హక్కులను అనుభవిస్తూ దేశం పట్ల బాధ్యతలను సైతం నిర్వర్తించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా ఎందరో మహనీయుల కృషి వల్ల నేటి రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వాన్ని వినియోగించుకుంటున్నామన్నారు. వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తిని చాటాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.

పాఠశాల నిర్మాణానికి రెండున్నర ఎకరాల స్థలం

ప్రవేశాల కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మైనార్టీ గురుకుల పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు

మియాపూర్, జనవరి 25 : హైదర్‌నగర్‌లో కొనసాగుతున్న బాలానగర్ మండల మైనార్టీ గురుకుల పాఠశాలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. చదువు, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బహుమతులను నోటు పుస్తకాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. దూలపల్లిలో మైనార్టీ గురుకుల పాఠశాలకు పక్కా భవన నిర్మాణం నిమిత్తం రెండున్నర ఎకరాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. 5, 6,7,8 తరగతులలో ప్రవేశాల ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్, ప్రిన్సిపాల్ జితేందర్, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

☞ ఇటీవల అండమాన్‌లో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన ఆల్విన్ కాలనీ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన వరలక్ష్మి కుమార్తె ప్రదీక్షను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి సాయిబాబా ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం అభినందించారు. కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ చిన్నారి ప్రదీక్షకు రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సమ్మారెడ్డి, వాసు,, పోశెట్టి, రాజ్యలక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో రహదారులు విస్తరించాలి

జగద్గిరిగుట్ట, జనవరి25: ట్రాఫిక్ సమస్య తొలగేలా జగద్గిరిగుట్టలోని రోడ్లు, చౌరస్తాలను విస్తరించాలని సీపీఐ నేతలు కోరారు. ఈ మేరకు గురువారం కూకట్‌పల్లి జోనల్‌కమిషనర్ కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగంలో వినతిపత్రం ఇచ్చారు. సిగ్నళ్ల ఏర్పాటు, ఔట్‌పోస్ట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు, ఇరుకుగామారిన లాస్ట్‌బస్టాపును పరిశీలించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏసురత్నం, రాములు, శ్రీనివాస్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

జగద్గిరిగుట్ట విజయోత్సవంలో ఎమ్మెల్యేవివేకానంద్, నేతలు, అభిమానులు

జగద్గిరిగుట్ట, జనవరి25: తనపై నమ్మకంతో ఘనవిజయాన్ని అందించిన ప్రజల కోసం నియోజకర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించిన ఆయన కృతజ్ఞతయాత్ర కొనసాగిస్తూ ప్రజలకు మరింతగా చేరవయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మబస్తీ, సంజయ్‌పురికాలనీ, జగద్గిరినగర్‌లో స్థానికులతో కార్పొరేటర్ జగన్‌తో కలసి సమావేశమయ్యారు. పదేండ్ల పాలనా అనుభవంతో డివిజన్లు, మున్సిపాల్టీల్లోన్ని అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు, ప్రజలు ఘనంగా సన్మానించగా కృతజ్ఞతలు తెలియజేశారు. తేరాల శ్రీనివాస్, ప్రవీణ్‌గుప్త, వేణు యాదవ్, మల్లేశ్‌గౌడ్, ఇందిరాగౌడ్, డివిజన్ నేతలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి తమ సమస్యలు విన్నవించుకుంటున్న ప్రజలు

దుండిగల్,జనవరి25: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,సంక్షేమసంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు,ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు వీఎస్ఎస్‌సీఎస్ శర్మ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎంవోలు రవీందర్‌రాజు, అయ్యన్న, డీసీఈవీ సెక్రటరీ సురేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడాచారి, నరేందర్‌రెడ్డి, స్వప్న, రోహిత్‌కుమార్, సాయిగీతిక, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, మాణిక్యం, కృష్ణయ్య, సహదేవ్, గీతాభవానీ, డార్కస్, శాంతికుమారి ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25

కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించాలి

మాదాపూర్, జనవరి 25: కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి సరిగా బిల్లులు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని బీఏఏ జాతీయ అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 27న జరగనున్న 31 ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బీఏఏ సెమినార్‌హాల్‌లో బీఏఏ మాజీ అధ్యక్షుడు బొల్లినేని శీనయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కె. దేవేందర్‌రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సమావేశంలో భాగంగా బీఏఏ సదస్సుకు చెందిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఏఏ జాతీయ అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పెండింగ్ బిల్లులపై చర్చిస్తే కేవలం 48 గంటల్లో జీవో నంబర్ 25 అమలు చేసి పరిష్కరించడం గొప్ప విషయమన్నారు. కాంట్రాక్టర్ల పాలసీని ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు రూపొందించుకుంటూ వెళ్తున్నారని, ఇలా చేయడం వల్ల కాంట్రాక్టర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ నెల 27 నుంచి 29వరకు జరగనున్న సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరుకానున్నట్లు తెలిపారు.

నీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

మల్లంపేట్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

దుండిగల్,జనవరి25: మల్లంపేట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, 26వ వార్డు, మల్లంపేట్‌లోని కేవీఆర్ కాలనీలో రూ.52 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, మల్లంపేట్ మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను పరిశీలన

రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 7, 28వ డివిజన్‌లలో రూ.10లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్యాచ్‌వర్క్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఆయా డివిజన్ల సంక్షేమసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజానికి స్ఫూర్తిగా నిలవాలి

మాదాపూర్, జనవరి 25: విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్‌లో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విచ్చేసి విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యాపక బృందంతో కలిసి గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్, డాక్టర్ సందీప్, క్రాంతి కిరణ్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ప్రొఫెసర్లు బాలు నాయక్, వసుమతిలను సస్పెండ్ చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో స్టూడెంట్స్ అఫైర్స్ ఓఎస్‌డీ ప్రొఫెసర్ బాలు నాయక్, వర్సిటీ డీయూఎఫ్ఆర్ డైరెక్టర్, ప్రొఫెసర్ వసుమతిలను సస్పెండ్ చేయాలని జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులు ఆందోళన చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. డీయూఎఫ్ఆర్ కార్యాలయంలో అనధికారికంగా వ్యక్తులు పనిచేస్తున్నారని పీహెచ్‌డీ కోర్సులు పూర్తి డిగ్రీలు తీసుకున్నవారు క్వార్టర్స్‌లను ఖాళీ చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో ప్రొఫెసర్లు బాలు నాయక్, వసుమతి లు బయటి వ్యక్తులతో కలిసి జేఎన్‌టీయూహెచ్‌లో గొడవలు సృష్టించి, ఉన్నతధికారుల విధులకు అడ్డంకులు కలిగే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామకృష్ణ, శివ కృష్ణ, రంజిత్, పవన్, బ్రహ్మం, సింహాద్రి నాయక్, ప్రీతమ్ నాయక్, సిద్ధార్థ, గణేశ్, అభిజిత్ తదితరులున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొండాపూర్, జనవరి 25 : గుర్తు తెలియని వ్యక్తి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ హుడా కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ముందు గుర్తు తెలియని వ్యక్తి(35), పడిపోయి ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడి వెళ్లి చూసి, స్పృహ తప్పిపోయిన వ్యక్తిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. దవాఖానకు తరలిస్తున్న క్రమంలో సదరు వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడి వివరాలు తెలియరాలేదని, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి శిల్పారామంలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

కొండాపూర్, జనవరి 25 : మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం నుంచి నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో గాంధీ బుణాకర్ మేళ ప్రారంభం కానున్నట్లు శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు తెలిపారు. డెవలప్మెంట్ ఆఫ్ కమిషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి చేనేత హస్తకళా, ఖాదీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు మేళా కొనసాగుతుందని తెలిపారు.

చందానగర్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొండాపూర్, జనవరి 25 : చందానగర్ వేమన కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కేఎస్ఆర్ రోడ్డులో, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు పీజేఆర్ రోడ్డు నంబర్ 1,3,5,7,10, 12లలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

బాలానగర్ సీసీఎస్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

జీడిమెట్ల, జనవరి 25: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన బాలానగర్ జోన్ సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్‌స్టేషన్ భవనం అంతా కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ జోన్ డీసీపీ టి.శ్రీనివాస్ రావు, క్రైం డీసీపీ నర్సింహ, అడిషనల్ క్రైం డీసీపీ నర్సింహ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్‌లోని సంస్కృతి గ్రూపు ఆఫ్ స్కూల్స్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న రాజ్యసభ సభ్యుడు వడ్డిరాజు రవిచంద్ర, కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్‌లు

– కొండాపూర్, జనవరి 25

కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 25 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి అన్నారు. గురువారం శేరి సతీశ్‌రెడ్డిని విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనుల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని పట్టించుకునే వారే లేరని.. ఈ కార్మికుల సమస్యలను ఇన్‌చార్జి బండి రమేశ్ సహకారంతో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రవి, శ్రీను, బాలాజీ, పరశురాం, బాబూ, గోపీ, దుర్గారావు, వెంకటేశ్వర్‌రావు, అనీల్, మోహన్, వెంకటేశ్వర్లు, కుమార్, శంకర్ తదితరులున్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న త్యాగరాజ సంగీత ఆరాధనోత్సవాలలో భాగంగా గురువారం విద్వాన్ ప్రమోద్ రెడ్డి అభినేత్రి బృందం ప్రదర్శించిన త్యాగరాజ భక్తి హృదయం నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. త్యాగరాజస్వామి మన కందించిన సంగీత సాహితీ సంపదతను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఈ సంగీత ఆరాధనోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వహకులు తెలిపారు.

– కొండాపూర్, జనవరి 25

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

వైద్యశిబిరంలో పులువురికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

అల్లాపూర్,జనవరి25: మోతీనగర్ కబీర్‌నగర్ కమ్యూటీహాల్‌లో నీలిమా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని డైరెక్టర్ డా.నీలిమా శ్రీనావాస్ అన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఉచిత వైద్యశిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ కంటి పరీక్షలు, అలాగే వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో, డాక్టర్ నవీన్ చంద్రారెడ్డి, డాక్టర్.శ్రీతేజా, సిబ్బంది సలీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 21, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 50, క్యారెట్ 25, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 28, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 15, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీరా 18, దోసకాయ 25, సొరకాయ 11, పొట్లకాయ (1) 13, కందగడ్డ 50, ఉల్లిపాయ 37, ఉల్లిగడ్డ 22, చింతకాయ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9

BUILDERS & DEVELOPERS
RK Infra
Sy.No. 350, Pragathinagar, Bachupally,
Cell: 9160764888/ 9160763888
T.C. Konda Reddy
Chairman